అభివృద్ధి ఫలాలు అందరికీ దక్కాలి

భారతదేశం పురోగమన స్థితిలో పయనిస్తున్నదని బీజేపీ నాయకుడు కొండా విశ్వేశ్వరరెడ్డి అన్నారు. మాదాపూర్‌లోని సితార గ్రాండ్‌లో మంగళవారం నిర్వహించిన బ్రాహ్మణ సమావేశానికి కొండా విశ్వేశ్వరరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. అభివృద్ధి ఫలాలు అందరికి అందితే పేదరికానికి ఆస్కారం ఉం డదన్నారు. పేదలకు అందించే ప్రక్రియ పుంజుంకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బ్రాహ్మణ సభ్యులు తదితరులు ఉన్నారు. – మాదాపూర్, ఫిబ్రవరి 27

దశలవారీగా అభివృద్ధి పనులు

అల్లాపూర్, ఫిబ్రవరి27: దశలవారీగా అభివృద్ధి పనులు పూర్తిచేసి సమస్యలులేని డివిజన్‌గా తీర్చిందిద్దేందుకు కృషిచేస్తున్నామని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ సబీహాబేగం అన్నారు. డివిజన్ పరిధి యూసుఫ్‌నగర్ శ్మశానవాటికలో నూతనంగా వేసిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం అధికారులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో జరిగిన బడ్జెట్ సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి

దుండిగల్ మున్సిపాలిటీ కార్యాలయంలో జరిగిన బడ్జెట్ సమావేశంలో మాట్లాడుతున్న వైస్‌పర్సన్ శంభీపూర్ కృష్ణవేణికృష్ణ

ప్రజలకు మెరుగైన సదుపాయాల కల్పనే లక్ష్యం

- ప్రత్యేక బడ్జెట్‌కు ఏకగ్రీవ ఆమోదం
- నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు రూ.111కోట్లు
- దుండిగల్ మున్సిపాలిటీ ప్రత్యేక బడ్జెట్ రూ. 54.45కోట్లు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 27: గడిచిన కాలంలో ప్రజలకు సుస్థిరమైన పరిపాలనను అందించేందుకు శక్తివంచన లేకుండా నిరంతరాయంగా అభివృద్ధికి బాటలు వేస్తూ ముందుకు సాగుతున్నామని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి, దుండిగల్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణిక్రిష్ణ అన్నారు. మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్ మున్సిపాలిటీ ప్రధాన కార్యాలయాల్లో వేర్వేరుగా 2024-25 బడ్జెట్ సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరిగిన సమావేశం కమిషనర్ రామకృష్ణారావు అధ్యక్షత వహించగా మేయర్ కొలన్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి, కార్పొరేటర్లు, కౌన్సిల్ సభ్యులు హాజరై రూ. 111.50 కోట్ల బడ్జెట్‌ను ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ మేరకు జీతాల ఖర్చుల నుంచి మొదలుకొంటే ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేంత వరకు ఆయా విభాగాలకు, రంగాలకు బడ్జెట్‌ను కేటాయించారు. కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చిన పలు అంశాలను చర్చించి, వాటి పరిష్కారం కోసం తగు చర్యలు తీసుకుంటామని మేయర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

దుండిగల్ మున్సిపాలిటీలో..

దుండిగల్ మున్సిపాలిటీ కార్యాలయంలో జరిగిన బడ్జెట్ సమావేశం చైర్‌పర్సన్ శంభీపూర్ కృష్ణవేణికృష్ణ అధ్యక్షతన జరిగిన 2024-25 ఆర్థిక సంవత్సరానికి కావాల్సిన రూ. 54.45కోట్ల బడ్జెట్ అంచనాలో ఆదాయం రూ.52.22కోట్లు అంచనా వ్యయంతో పాటు రూ.2.22కోట్లు మిగులు బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ పద్మారావు, కమిషనర్ సత్యనారాయణతో పాటు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ మెంబర్లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాంధీ, చిత్రంలో కేటీఆర్, ఇతర నేతలు

పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే విజయం

- ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మియాపూర్, ఫిబ్రవరి 27: త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికలలో బీఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుందని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే ప్రజలలో తీవ్రమైన వ్యతిరేకత నెలకొన్నదని ప్రతిపక్షంపై విమర్శలు మినహా చేస్తున్నదేమీ లేదన్నారు. పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశాలలో భాగంగా మంగళవారం జరిగిన అంబర్ పేట్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల పార్టీ శ్రేణుల సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు సహచర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నేతలతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ వైఫల్యాలలను ప్రజలలోకి తీసుకెళ్లి బీఆర్ఎస్ అభ్యర్థుల ఘన విజయం కోసం పార్టీ శ్రేణులు కష్టపడాలన్నారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిశా నిర్దేశంలో పార్టీ శ్రేణులంతా ముందుకు సాగాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

☛ కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ ఏ బ్లాక్ కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యపై కాలనీవాసులు ఎమ్మెల్యే గాంధీని ఆయన నివాసంలో కలిసి విన్నవించారు. ఈ కార్యక్రమంలో బలరాం, కాలనీవాసులు పాల్గొన్నారు.

మల్లికార్జునస్వామికి ప్రత్యేక పూజలు

కుత్బుల్లాపూర్,ఫిబ్రవరి27: గాజులరామారం డివిజన్ పరిధి మెట్కానిగూడ మల్లికార్జునస్వామి ఆలయంలో జరిగిన జాతర వేడుకల్లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి రావు, అధ్యక్షుడు పార్టీ డివిజన్ అధ్యక్షుడు విజయరామ్‌రెడ్డి, జగద్గిరిగుట్ట వేంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ వేణుయాదవ్, పాక్స్‌డైరెక్టర్ పరిశె శ్రీనివాస్‌యాదవ్, సీనియర్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

☛ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను తన నివాసంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై వినతిపత్రాలను అందించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖా అధికారులతో ఫోన్‌లైన్లో మాట్లాడి ప్రజల సమస్యలపై చర్చించి, సకాలంలో పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.



మల్లికార్జునస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

ఎల్లమ్మ దేవాలయ ప్రథమ వార్షికోత్సవం

గచ్చిబౌలి డివిజన్ పరిధి గోపన్‌పల్లి గ్రామంలోని ఎల్లమ్మ దేవాలయ ప్రథమ వార్షికోత్సవంలో భాగంగా గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక పూజలకు కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి హాజరై పూజల్లో పాల్గొన్నారు. అనంతరం గ్రామంలోని మహిళలు ఎల్లమ్మ తల్లికి బోనాలను సమర్పించారు. – కొండాపూర్, ఫిబ్రవరి 27

పార్కును పూర్తి స్థాయిలో సుందరీకరిస్తాం..

హైదర్‌నగర్ డివిజన్ అడ్డగుట్టలో పార్కును హార్టికల్చర్ అధికారులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అడ్డగుట్ట కాలనీవాసులకు వీలైనంత త్వరలో పూర్తి స్థాయిలో పార్కును అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహదేవ్, దాసు కాలనీ వాసులు పాల్గొన్నారు. – మియాపూర్, ఫిబ్రవరి 27

మైనార్టీల సంక్షేమానికి ప్రాధాన్యత

మైనార్టీల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని శోభన కాలనీలోని అరబ్ షా బాబా దర్గాకు రూ.30 లక్షలతో ప్రహ రీ నిర్మాణ పనులను చేపట్టి పూర్తి చేసిన సందర్భంగా దర్గా కమిటీ సభ్యులు కార్పొరేటర్ సతీశ్‌గౌడ్‌ను సత్కరించారు. కార్యక్రమంలో మహ్మద్ సలావుద్దీన్, నషుఖాన్, షేక్ సమద్, అబ్దుల్ రజాక్, ఇక్ర మోదిన్, హఫీజ్ వసీల్, రియాజ్, ఫిరోజ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు. – బాలానగర్, ఫిబ్రవరి 27

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

చింతల్ త్రివేణి స్కూల్లో విద్యార్థులు మంగళవారం ప్రదర్శించిన విభిన్న రకాలైన సాంకేతిక ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ ప్రదర్శనలను టీఎస్ఎఫ్ఏ వైస్ ప్రెసిడెంట్ గాంధారి ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థుల ప్రదర్శనలను తిలకించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సుబ్బారావు, వైస్ ప్రిన్సిపాల్ నళిని, సీఆర్ఓ వెంకట్రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. – కుత్బుల్లాపూర్,ఫిబ్రవరి27

అన్ని వేళల్లో అందుబాటులో ఉంటా..

అన్ని వేళల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ.. డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. మంగళవారం ఆయన డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్పలో పూర్తైన సీసీ రోడ్లను స్థానికులతో కలిసి పరిశీలించారు. డివిజన్ వ్యాప్తంగా ఎలాంటి సమస్యలున్నా వెంటనే తమ దృష్టికి తీసుకురావాల్సిందిగా కార్పొరేటర్ సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ శ్రీకళ, చంద్రకళ, యోగి, మహేందర్, సుధాకర్, బసవయ్య, షఫీ, హరి, శ్రీను, సత్తరు, సురేశ్ పాల్గొన్నారు. – కొండాపూర్, ఫిబ్రవరి 27

మురుగు నీరు చేరకుండా చర్యలు

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ చెరువును కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెరువు పరిసరాలు అపరిశుభ్రంగా మారటంతో దోమలు పెరిగి పరిసర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రూ.2.5 కోట్ల నిధులతో ప్రత్యేక పైప్‌లైన్ల నిర్మాణ పనులను చేపట్టనున్నట్లు, తద్వారా మురుగు నీరు చెరువులోకి రాకుండా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గుర్రపు డెక్క నివారణకు చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో రామకృష్ణ గౌడ్, శివరాజ్, పాండు, వాసు, నర్సింహులు పాల్గొన్నారు. – మియాపూర్, ఫిబ్రవరి 27

విద్యుత్‌పై నూతన ఆవిష్కరణలు రావాలి

వర్సిటీలో జరిగిన సదస్సు ప్రారంభోత్సవంలో వీసీ కట్టా నర్సింహారెడ్డి, రెక్టార్ విజయకుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావు, ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి తదితరులు

- వీసీ కట్టా నర్సింహారెడ్డి

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 27 : మనిషి జీవన ప్రయాణంలో కరెంటు భాగమైందని పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను తగ్గించే దిశగా నూతన ఆవిష్కరణలు చేపట్టాలని వర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ కట్టా నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం జేఎన్‌టీయూహెచ్ వర్సిటీ ఇంజినీరింగ్ కళాశాలలోని ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ డిపార్ట్‌మెంట్‌లో రియల్ టైమ్ సిమ్యూలేషన్స్ ఆఫ్ ఎలక్ట్రికల్ సిస్టమ్స్ అన్న అంశంపై రెండ్రోజుల వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా వర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ కట్టా నర్సింహారెడ్డి, రెక్టార్ కె.విజయకుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ కె.వెంకటేశ్వర్‌రావు, కళాశాల ప్రిన్సిపాల్ జి.వి.నర్సింహారెడ్డి లు హాజరయ్యారు.

పదవీ విరమణ సన్మానం..

వర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల ప్రొఫెసర్ ఎన్.యాదయ్యకు పదవీ విరమణ సన్మానం చేశారు. కళాశాలలో ప్రొఫెసర్‌గా, వర్సిటీలో పలు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించిన యాదయ్య పలువురు ప్రొఫెసర్లకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో మెంబర్‌గా నియమితులైన ఆయన మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈఈఈ విభాగాధిపతి కె.భాస్కర్, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

శివోత్సవములు..

చందానగర్ డివిజన్ పరిధిలోని చందానగర్ విశాఖ శ్రీ శారదా పీఠ పాలిత వేంకటేశ్వరస్వామి దేవాలయ సముదాయంలోని శ్రీ భవాని శంకరాలయ చతుర్వింశ (24వ) శివోత్సవములు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వార్షిక ఉత్సవాలను 27వ తేదీ నుంచి మార్చి 3వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు ఆగమనం, పూర్ణకుంభ స్వా గతం, అనుగ్రహ భాషణంల అనంతరం హారతి, తీర్థప్రసాదములను అందజేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. సాయం త్రం మృత్స గ్రహణం, అంకురారోహన అగ్ని ప్రతిష్ఠాపన, నిత్యహోమములతో పాటు వృషభవాహన సేవలు, ధ్వజారోహణలు నిర్వహించినట్లు తెలిపారు. – కొండాపూర్, ఫిబ్రవరి 27

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య

ప్రభుత్వ పాఠశాలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

బాలానగర్, ఫిబ్రవరి 27: ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందించబడుతుందని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని ఫిరోజ్‌గూడలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను జీహెచ్ఎంసీ ఏఈ రషీద్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కనీస వసతులు లేకుండా ఉన్న ఫిరోజ్‌గూడ ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేసే క్రమంలో భాగంగా నూతన భవనాన్ని నిర్మించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

సుందరీకరించారు.. స్విచ్ ఆన్ చేయటం మరిచారు..

జంక్షన్‌ల సుందరీకరణలో భాగంగా చందానగర్ సర్కిల్ మియాపూర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన లైట్లు నిరుపయోగంగా మారాయి. రూ.2 కోట్ల నిధులతో ఇక్కడి జంక్షన్‌లో ఫుట్‌పాత్‌లు, ల్యాండ్ స్కేప్, బస్టాపు, పెడస్ట్రియల్ సిగ్నల్ సహా ఇతర నిర్మాణాలను పూర్తి చేశారు. ఇదే సమయంలో కూడలిలో సుమారు రూ.20 లక్షలకు పైగా నిధులతో అధునాతన వీధి దీపాలను ఏర్పాటు చేశారు. ఆరు నెలలైనా వీటిని మాత్రం వినియోగంలోకి తీసుకురాలేదు. ఫలితంగా వాటి లక్ష్యం నెరవేరటం లేదు. లక్షల నిధులు వెచ్చించి వీధి దీపాలు ఏర్పాటు చేసి.. అందుబాటులోకి తీసుకురాకపోవటం వల్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సర్కిల్, జోనల్ ఉన్నతాధికారులు వీటిపై దృష్టి పెట్టాలని కోరుతున్నారు. – మియాపూర్, ఫిబ్రవరి 27

ప్రొఫెసర్ లలితా కామేశ్వరికి నారీ సమ్మాన్ అవార్డు

ఎంఎల్ఆర్ఐటీ కళాశాల చైర్మన్‌తో కలిసి అవార్డును అందుకుంటున్న ప్రొ.లలితాకామేశ్వరి

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి27: పొట్టిశ్రీరాములు యూనివర్సిటీ నాంపల్లి, సైఫా బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో అందించిన నారీ సమ్మాన అవార్డు-2024ను దుండిగల్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎంఎల్ఆర్ఐటీ) కళాశాలలో అధ్యాపకురాలుగా విధులు నిర్వర్తిస్తున్న ప్రొ.లలితా కామేశ్వరికి అందజేశారు. ఈ అవార్డును పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఆదివారం జరిగిన వేడుకల్లో ఆమె అందుకున్నారు. మంగళవారం ఎంఎల్ఆర్ఐటీ కళాశాలలో జరిగిన అభినందన సభలో కళాశాల చైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి, మల్కాజిగిరి ఎమ్మె ల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అవార్డును అందుకున్న ప్రొ.లలితా కామేశ్వరిని అభినందించారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

మాదాపూర్, ఫిబ్రవరి 27: హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీలో లైట్ హౌస్ కమ్యూనిటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం వాసన్ ఐ కేర్ నేతృత్వంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి హుడా కాలనీకి చెందిన స్థానికులు పెద్ద ఎత్తున విచ్చేసి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఇందులో భాగంగా కంటి పరీక్షలు, జనరల్ చెకప్, బీపీ, షుగర్, బరువు, ఎత్తు, ఈసీజీ, దంత పరీక్షలు, చెవి పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుడా కాలనీవాసులు ఉన్నారు.

ప్రత్యేక పూజలు

కుత్బుల్లాపూర్,ఫిబ్రవరి27: కుత్బుల్లాపూర్ గ్రామంలో వేణుగోపాలస్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కేఎం ప్రతాప్‌గౌడ్‌తో పాటు యువ నాయకుడు కేపీ విశాల్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ కూన పద్మలు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు ఠాకూర్ రాజేందర్‌సింగ్, ఠాగూర్ వీరేందర్‌సింగ్, విజయేందర్ సింగ్, ఆలయ కమిటీ సభ్యులు నల్ల లింగంగౌడ్, కుత్బుల్లాపూర్ గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

చంద్రశేఖర్ ఆజాద్ సేవలు మరువలేనివి

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 27: దేశం కోసం ప్రాణత్యాగం చేసిన విప్లవ వీరుడు చంద్రశేఖర్ ఆజాద్ దేశానికి అందించిన సేవలు మరువలేనివని కూకట్‌పల్లి జనసేన ఇన్‌చార్జి ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్ అన్నాడు. మంగళవారం కేపీహెచ్‌బీ కాలనీ 5వ ఫేజ్‌లో చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జనసేన నేతలు కొల్లా శంకర్, మహేశ్, ప్రసాద్, సునీల్, వెంకటేశ్వర్‌రావు, మారుతి, శేఖర్, మధుసూదన్‌రెడ్డి, సుబ్బు, రాజు, లక్ష్మి, శ్యామలాదేవి తదితరులున్నారు.

కూకట్‌పల్లిలో..

కూకట్‌పల్లి బస్టాప్‌లో చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గూడెపు నాగరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ ఇన్‌చార్జి జిట్టా సునీల్‌కుమార్, రాచమల్లు శేఖర్ గౌడ్, పాండు ముదిరాజ్, రాజు యాదవ్, అనీల్ గౌడ్, ఉదయ్ గౌడ్, సాయికుమార్, గణేశ్ తదితరులున్నారు.

కూకట్‌పల్లిలో చంద్రశేఖర్ ఆజాద్ చిత్రపటానికి పూలతో నివాళులర్పిస్తున్న నాగరాజు, సునీల్‌కుమార్, శేఖర్‌గౌడ్

'అవి' నీటి వ్యాపారం పై అధికారుల కొరడా..

- నమస్తే కథనంపై స్పందించిన అధికారులు

అల్లాపూర్,ఫిబ్రవరి27: అల్లాపూర్ డివిజన్ పరిధిలోని కాముని చెరువులో జరగుతున్న 'అవి' నీటి వ్యాపారంపై నమస్తే తెలంగాణ పత్రికలో 'కాముని నీటిని తోడేస్తున్న జలగలు' అని ప్రచురితమైన కథనానికి అధికారులు ఎట్టకేలకు స్పందించారు. మంగళవారం కూకట్‌పల్లి ఎమ్మార్వో జె.స్వామి, కూకట్‌పల్లి మూసాపేట సర్కిల్-23 జీహెచ్ఎంసీ కమిషనర్ రమేశ్ ఆధ్వర్యంలో కాముని చెరువులో వాల్టా యాక్ట్‌కు విరుద్ధంగా వెలసిన బోర్లను జేసీబీతో సిబ్బంది మట్టితో పూడ్చేశారు. అయితే కాముని చెరువు పరిసర ప్రాంతాల్లో పదుల సంఖ్యలో బోర్లు ఉండగా కేవలం మూడు నాలుగు బోర్లను మాత్రమే పూడ్చేసి అధికారులు చేతులు దులుపుకున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు ఈ సమస్యను కంటితుడుపు చర్యగా కాకుండా శాశ్వతంగా ఈ అక్రమనీటి వ్యాపారాన్ని అరికట్టాలని స్థానికులు కోరున్నారు.

అక్రమంగా వెలసిన బోర్లను జేసీబీతో పూడుస్తున్న సిబ్బంది

రైతుబజార్‌లో కూరగాయల ధరలు

టమాట 11, వంకాయ 23, బెండకాయ 50, పచ్చిమిర్చి 45, బజ్జి మిర్చి 25, కాకరకాయ 45, బీరకాయ 35, క్యాబేజి 28, ఫ్రెంచ్ బీన్స్ 45, క్యారెట్ 23, కాలీఫ్లవర్ 18, దొండ 35, చిక్కుడు 45, గోరుచిక్కుడు 40, బీట్‌రూట్ 23, క్యాప్సికం 57, ఆలుగడ్డ 24, కీరా 23, దోసకాయ 19, సొరకాయ 11, పొట్లకాయ (1) 18, కందగడ్డ 57, ఉల్లిపొరక 40, ఉల్లిగడ్డ 22, చింతకాయ 70, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ(1) 8 నుంచి 9, చామగడ్డ 45, ముళ్లంగి (1) 4 నుంచి 6, మొరంగడ్డ 18, గుమ్మడికాయ 28, నిమ్మకాయలు(12) 55 నుంచి 60, మునగకాయ(1) 8 నుంచినుంచి 10, పచ్చి బఠాని 50, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు (200గ్రా.) 40, ఎండుమిర్చి 220, అల్లం 140, వెల్లుల్లి 240.

PUBLIC NOTICE

General public are hereby informed that my clients Konakalla Murali Raja S/o. Late K.Rama Rao, Age:60 Years, Occ: Business and Dr. Konakalla Ram Pradeep S/o. K. Murali Raja, Age: 32 Years, Occ: Doctor both are residing at D.No.23B-4-44/A, Konapallivari Street Ramachandra Rao Pet, Eluru, West Godavari District, Andhra Pradesh are intended to purchase the land admeasuring 300 Square Yards, bearing Plot No.480 in survey No.78 to 93, Situated at Raja Rajeswari Nagar, Kondapur Village, Serlingampally Mandal, Ranga Reddy District, State of Telangana and bounded by: **NORTH:** PLOT No.479 **SOUTH:** PLOT No.481, **EAST:** 30 FEET WIDE ROAD, **WEST:** PLOT No.483 and upon consensus they have also paid the maximum amount towards part of sale consideration to Kilaru Deepika W/o. Kilaru Kiran Kumar, D/o. C.R.K.Murthy, Age:45 Years, Occ:House wife, R/o.H.No. 5-2/11, Mythri Nagar, Phase-1, Madeena guda, Ranga Reddy District, State of Telangana who is the absolute owner and peaceful possessor of the said property. Anybody having any claims, rights or interest with regard to the above said property may contact the undersigned along with the relevant original documents within 3 days from the date of publication of this notice or else my clients shall proceed with the sale transaction and get the property registered in their name by paying the balance sale consideration. Our clients shall not be responsible for any claims thereafter and anybody doing so shall be solely responsible for the costs and consequences thereof.

Sd/- J. SATYA RAMESH, ADVOCATE
8-2-293/136&137, First Floor,
Nandi Nagar, Road No.14, Banjara Hills,
Hyderabad. Phone: 9000931112.